RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 266 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్: సి యం శ్రీనివాస్

ఆదివారం 26 మే 2024

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

# పోస్టల్ బ్యాలెట్ ఎవరికి కలిసొస్తుంది..?




ఆంధ్ర ప్రగతి అమరావతి మే 25:ఏపీలో పోస్టల్ బ్యాలెట్ లెక్క తేలింది. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వేయడం ఆనవాయితీగా వస్తోంది.అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల్లో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకున్నారు. నాలుగు లక్షల 50 వేల దరఖాస్తులు వచ్చినట్లు అప్పట్లో తెలిసింది. కానీ రికార్డ్ స్థాయిలో ఇప్పుడు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు కావడం విశేషం. మొత్తం అన్ని జిల్లాల లెక్క తేలిన తర్వాత.. ఐదు లక్షల 39వేల 189 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయినట్లు తేలింది. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో.. ఎన్నడూ ఈ స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు కాలేదు. గత ఎన్నికల్లో రెండు లక్షల 90 వేల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు రెట్టింపు నమోదు కావడం హాట్ టాపిక్ గా మారింది.

మరోవైపు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో.. చెల్లని ఓట్లు ఎక్కువగా నమోదవుతుంటాయి. రిటర్నింగ్ ఆఫీసర్ సంతకం లేదని, సీల్ సరిగా వేయలేదని తదితర కారణాలు చూపుతూ చెల్లని ఓట్లుగా చూపుతుంటారు. ఈసారి ఆ నిబంధనను పక్కన పెట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ కు టిడిపి నేతలు విజ్ఞప్తి చేశారు. దీనిపై మౌఖికమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీంతో ప్రధాన అధికారి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ఈసారి కసితో ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు విషయంలో సవాలక్ష నిబంధనలు విధించినా.. వారు విసుగు చెందలేదు. పనిచేసిన చోట అని ఒకసారి.. స్వస్థలాల్లో ఓటు వేయాలని మరోసారి.. వారిని అయోమయానికి గురిచేసినా ఓపికగా ఓటు వేశారు. గత ఐదు సంవత్సరాలుగా రెండు వర్గాలు ప్రభుత్వ బాధిత వర్గాలే. అందుకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు అంచనాలు ఉన్నాయి. అయితే ఏకంగా ఐదు లక్షల 50 వేల వరకు ఓట్లు పోలయ్యాయి అంటే.. అధికార పక్షానికి గట్టి హెచ్చరికే. అయితే ఇప్పటికే ఉద్యోగ ఉపాధ్యాయులు వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారన్న విశ్లేషణలు ఉన్నాయి. ఈ తరుణంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో.. చెల్లని వంటూ పక్కకు తీసే అవకాశం ఉంది. అందుకే టిడిపి నేతలు ముందు జాగ్రత్తగా ఈసీని కలిశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో కొన్ని నిబంధనలను సడలించాలని కోరారు. కేంద్రం నుంచి ఆదేశాలు రానిదే.. టిడిపి నేతలు ఈసీని కలవరని.. కచ్చితంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విషయంలో మార్గదర్శకాలు విడుదలయ్యే ఛాన్స్ ఉందని అంచనాలు ఉన్నాయి. మొత్తానికైతే పెరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో వైసీపీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి.



# జగన్ కు.. కెసిఆర్ లాగే దెబ్బ తగలనుందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మే 25: తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు తగిలిన దెబ్బ... ఇప్పుడు రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో జగన్మోహన్ రెడ్డికి ొగలనుందా?అంటే అవును అంటున్నాయ్ తాజా లెక్కలు. మొన్న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయంలో... పది సంవత్సరాలు పాలన చేసిన గులాబీ పార్టీ దారుణంగా ఓడింది. అయితే పది సంవత్సరాల కాలంలో... గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు అత్యంత దారుణాలకు పాల్పడ్డారు.అయినప్పటికీ వారికే కేసీఆర్ టికెట్ ఇచ్చారు. కొన్ని సీట్లల్లో అభ్యర్థులను మార్చారు. అక్కడ మంచి ఫలితాలు పొందారు. చాలా చోట్ల పాత అభ్యర్థులను పెట్టడం వల్ల కెసిఆర్ కు ఓటమి ఎదురయింది. ఈ విషయాన్ని పసిగట్టిన జగన్మోహన్ రెడ్డి... ఏపీలో భారీ స్థాయిలో అభ్యర్థులను మార్చేశారు. కొత్త అభ్యర్థులను పెట్టి ముందుకు వెళ్లారు. అక్కడ అభ్యర్థులు కొత్త అయినప్పటికీ... నా ముఖం చూసి ఓటు వేయాలని జగన్మోహన్ రెడ్డి కోరారు.అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేంటంటే... అభ్యర్థులను మార్చారు సరే... దాదాపు 90 నుంచి 100 స్థానాలలో మళ్లీ పాత అభ్యర్థులనే కొనసాగించారు జగన్. అయితే ఈ స్థానాలలో వైసిపిపార్టీ ఎమ్మెల్యేల పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందట. అసలు జగన్ అంటే చాలా అభిమానం చూపిస్తూనే... స్థానిక ఎమ్మెల్యేలను బండ బూతులు తిడుతున్నారట ఓటర్లు. ఇదే అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాలలో జనాలు మాట్లాడుకుంటున్నారు.

ఇప్పుడు ఈ వ్యతిరేకతనే జగన్ మోహన్ రెడ్డికి ముప్పుగా మారింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఓకే కానీ.. స్థానిక ఎమ్మెల్యే మాత్రం వద్దని... చాలామంది తెలుగుదేశం అభ్యర్థులకు ఓటు వేశారట. జగన్మోహన్ రెడ్డి వేవ్ ఎంత ఉన్నా కూడా... స్థానిక ఎమ్మెల్యేలు కచ్చితంగా గెలవాలి. జనాలు ఓటు వేయాలి. ఒకవేళ స్థానిక ఎమ్మెల్యేల పట్ల తీవ్ర వ్యతిరేకత ఉంటే... వైసిపి పార్టీకి గడ్డు పరిస్థితులు ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరి దీనిపై క్లారిటీ రావాలంటే ఫలితాల వరకు ఆగాల్సిందే.

# జూనియర్ ఎన్టీఆర్ కు టిడిపికి సంబంధం లేదు..!

## -బుద్ధ వెంకన్న సంచలన వ్యాఖ్యలు.




ఆంధ్ర ప్రగతి అమరావతి మే 25: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న ఆ పార్టీలో తన స్టైల్ వేరు అన్నట్లు ఉంటారు. ఏం చేసినా.. ఏది మట్లాడినా సంచలనం అయ్యేలా చూస్తారు. ఈ ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తుందో వైసీపీ అధికారంలోకి వస్తుందో అనేది ఎవరికీ అంతు చిక్కడం లేదు.ఓటరు మాత్రం తన తీర్పును ఈవీఎం బాక్స్‌లో వేసి సైలెంట్‌గా కూర్చున్నారు. కానీ వారి నాడి పట్టడం మాత్రం ఏ రాజకీయ పార్టీ నేతలకు దొరకడం లేదు. దీంతో తమ పార్టీ అధికారంలోకి వస్తుందనిపైకి చెప్పడం తప్ప ఎవరిలోనూ కాన్ఫిడెన్స్ అనేది రావడం లేదు. ఇందుకు కారణం భారీగా పోలింగ్ నమోదు కావడమే కారణం. భారీగా పోలింగ్ నమోదు కావడం అంటే ప్రభుత్వ వ్యతిరేకతనా? లేక ప్రభుత్వంపై సంపూర్ణ మద్దతు కోసం అంతలా పోలింగ్ నమోదు అయ్యిందో తెలియని పరిస్థితి. ఇలాంటి తరుణంలో ఆయా పార్టీల నాయకులు తమదే అధికారం అని చెప్పుకొస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.కూటమి అధికారంలోకి రావడం ఖాయం.. అలాగే అమరావతిలోనే చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రకటించేస్తున్నారు. అంతేకాదు టీడీపీ పగ్గాలు నారా లోకేశ్‌కు అప్పగించాలంటూ బాంబు పేల్చిన బుద్దా వెంకన్న తాజాగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీతో జూనియర్ ఎన్టీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదంటూ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

### బుద్దా వెంకన్న రూటే సెపరేటు

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఎవరిది అనేదానిపైనే ఆసక్తికర చర్చ జరుగుతుంది. గెలుస్తామా? ఓడిపోతామా? గెలిస్తే ఎన్ని సీట్లువస్తాయి? ఓడితే పరిస్థితి ఏంటి? అనే అంశాలపై రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థుల్లో చర్చ జరుగుతుంది. ఇకపోతే ఎన్నికల ప్రచారంలో ఊకదంపుడు ప్రచారాలతో..ఎండనకా కొండనకా తిరిగిన అధినేతలు ఎంచక్కా విదేశాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ ఆయా పార్టీలలో ఉండే నేతలు మాత్రం తమదే అధికారం అంటే తమదే అధికారం అంటూ ఢంకా భజాయిస్తున్నారు. ఇలా పోటీ పడి మరీ ప్రకనలు చేస్తున్న వారిలో వైసీపీ నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ ఉంటే.. ఇటు టీడీపీ నుంచి బుద్దా వెంకన్న ఉన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ కంటే బుద్ధా వెంకన్న మరో రెండు అడుగులు ముందుకువేసి మరీ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. దీంతో బుద్దా వెంకన్న స్టైలే వేరబ్బా అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# ప్రమోషన్లు ఆపండి..

## ఈసీకి చంద్రబాబు లేఖ..!



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 25:
ఏపీలో మరో వివాదం తెరమీదికి వచ్చింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులకు కన్ఫర్డ్ ఐఏఎస్ లు ఇవ్వాలని.. ప్రమోషన్ కల్పించాలని కోరుతూ..ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి యూపీఎస్సీకి సిఫార్సు చేశారు. ఇది రాజకీయంగా వివాదం రేపింది. దీనిపై విదేశాల్లో ఉన్న చంద్రబాబు లేఖ రాశారు. నేరుగా యూపీఎస్సీ కి చంద్రబాబు లేఖ సంధించారు. వాళ్లంతా జగన్ కార్యాలయం మనుషులని పేర్కొన్నారు. ఇలా కొందరికి మాత్రమే ప్రమోషన్ ఇవ్వడం సరికాదని చంద్రబాబు తెలిపారు.

కేవలం కొందరిని మాత్రమే ఎంపిక చేసి.. ఇలా ప్రమోషన్ ఇవ్వడం రాజకీయ దురుద్దేశమని పేర్కొన్నారు. దీనిలో పారదర్శకత లోపించిందని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రమోషన్ల ప్రక్రియను నిలువరించాలని కోరారు. అదేసమయంలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో అసలు ఇలా ప్రమోషన్‌లు ఇవ్వాలని సిఫారసు చేయడం కూడా.. నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. తక్షణం ఈ ప్రక్రియలను నిలుపుదల చేయాలని చంద్రబాబు కోరారు. అంతేకాదు.. ఇలా సిఫారసు చేసిన జవహర్‌రెడ్డి పై చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జూన్ 4న రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని.. అప్పటి వరకు ఈ ప్రక్రియను నిలుపుదల చేయాలని కూడా చంద్రబాబు తన లేఖ లో కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. దీనిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. అప్పటి వరకు.. ఈ ప్రక్రియను నిలుపుదల చేయాలని సూచించారు. పారదర్శకత లోపించడం.. అయిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం వంటివి నిస్సందేహంగా ఖండించాల్సిన అంశాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాగా.. పలువురు అధికారులను ఐఏఎస్‌లుగా ప్రమోషన్ చేయాలని కోరుతూ.. జవహర్‌రెడ్డి రెండు రోజుల కిందట అత్యంత రహస్యంగా యూపీఎస్సీకి లేఖ రాశారు.

# ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను మరో పదేళ్ల పాటు పొడిగించాలి

**ఏపీకి ఇప్పటికీ రాజధాని లేదన్న లక్ష్మీనారాయణ**

**ఉమ్మడి రాజధానిని పొడిగిస్తూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి**



విశాఖ:ఆంధ్ర ప్రగతి మే 25: సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్-5ను ప్రస్తావిస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కనీసం పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలని సెక్షన్-5 చెబుతోందని వెల్లడించారు. కానీ ఏపీ ఇంతవరకు రాజధానిని ఏర్పాటు చేసుకోనందున, మరో పదేళ్ల పాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా పొడిగించాలని కోరారు. ఆ మేరకు భారత రాష్ట్రపతి ప్రత్యేకమైన ఆర్డినెన్స్ జారీ చేయాలని వీవీ లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఏపీలో టీడీపీ ప్రభుత్వం రాగా... ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి వచ్చేసి ఏపీలో అమరావతి రాజధానిని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే, 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలపడంతో అమరావతి రాజధాని అంశం అగమ్యగోచరంగా మారింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రెడ్ల పోరు.. నంద్యాలలో నెగ్గేదెవరు..?






**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 25:**

**నంద్యాల పార్లమెంట్ పరిధిలో అభ్యర్థులంతా ఎవరికి వారే గెలుపు ధీమాతో ఉన్నారు. దేశంలో పేరున్న చోట జెండా పాతేందుకు అధికార వైసీపీతో పాటు కూటమి నేతలూ సర్వయత్నాలూ చేస్తున్నారు.ఇందులో ఎవరి ఎత్తుగడలు ఫలిస్తాయి. నంద్యాల గడ్డపై జెండా ఎగరేసేది ఎవరు? టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి గెలుపునకు ఉన్న అవకాశాలేంటి. వాచ్ దిస్ స్టోరీ.**



నంద్యాల.. భారతదేశంలో ఒక్క వెలుగు వెలిగిన పార్లమెంట్ నియోజకవర్గమిది. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు లాంటి ఉద్దండులు ఇక్కడ నుంచి పోటీ చేశారు. ప్రస్తుతం ఈ పార్లమెంటు స్థానంపై అందరి చూపూ ఉంది. రాయలసీమలో ఓ బ్రాండ్ సంపాదించుకున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాజకీయ వారసురాలిగా శబరి.. బరిలో నిలిచారు. మరోవైపు%ా% ఆమెకు ప్రత్యర్థిగా వైసీపీ నుంచి పోచా బ్రహ్మానందరెడ్డి ఉన్నారు. ఇద్దరూ ఇద్దరే అయినా.. గెలుపు ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠ.. రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. నంద్యాల పార్లమెంట్ సెగ్మెంగ్‌లో ఆరు నియోజకవర్గాలున్నాయి. ఆళ్లగడ్డ, బనగానపల్లె, నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, డోన్ ఉన్నాయి. వీటిలో తెలుగుదేశం పార్టీకి.. ఆళ్లగడ్డ, బనగానపల్లె, నందికొట్కూరులో గెలుపు అవకాశాలు ఉండటంతో.. ఎంపీ సీటూ తమదేననే ధీమాలో తెలుగుతమ్ముళ్లు ఉన్నట్లు సమాచారం.

రాయలసీమ ఉద్యమనేతగా పేరు తెచ్చుకున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి.. రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన నేత. అలాంటి నేత కుమార్తె నంద్యాల పార్లమెంటుకు పోటీ చేయడంతో రాజశేఖర్ రెడ్డి కూడా కూతురు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. జిల్లాలో ఉండే పరిచయాలతో ముమ్మరంగా ప్రచారం చేయటంతో పాటు పార్టీ కార్యక్రమాలను చేపట్టారు. పార్లమెంటు భవన్‌లో తన కుమార్తెను ఎంపీగా చూడాలనే ఉద్దేశంతో ఆయన తీవ్రంగా శ్రమించారట. దీంతోపాటు నందికొట్కూరు, బనగానపల్లె, ఆళ్లగడ్డ, నంద్యాలలో బైరెడ్డి కుటుంబానికి ఉన్న బంధుమిత్రవర్గం..శబరికి పొలిటికల్‌గా కలిసొస్తుందనే టాక్ నడుస్తోంది.

మరోవైపు వైసీపీ సిట్టింగ్ ఎంపీగా ఉన్న పోచా బ్రహ్మానందరెడ్డి కూడా పలుకుబడి కలిగిన నేతగానే గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ.. ఆయన హయాంలో అభివృద్ధి చెందలేదని విమర్శలున్నాయి. కొన్ని చోట్ల అయితే ఎంపీను గుర్తు పట్టే పరిస్థితులు కూడా లేవని.. సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. నిత్యం వివాదాల్లో ఉంటూ జనాలకు బ్రహ్మానందరెడ్డి దగ్గర కాలేకపోయారనే ఆరోపణలున్నాయి. గతంలో ఫ్యాన్ సునామీలో గెలిపొందారు తప్ప.. ఆయన ఛరిష్మా కాదనే వాదనలూ ఉన్నాయి. పైగా%ా% వైసీపీ ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తి ఆయన గెలుపు అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు.. నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వెళ్లిన బ్రహ్మానందరెడ్డి.. కార్యకర్తల సమావేశంలో నోరు జారారట. ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని అనకుండా..సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని చెప్పడం వివాదం మారింది. ఊహించని విధంగా ఆ ఘటన జరిగినా.. దానిపై చర్చ మాత్రం తీవ్రస్థాయిలోనే సాగింది. వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ఉన్న నేత.. అలా%ా%. ఎలా అంటారని కొందరైతే ఆగ్రహానికి గురయ్యారట. మొత్తంమ్మీద ఈ వ్యవహారం వైసీపీ అధిష్టానం వరకూ చేరి.. కాస్త సీరియస్ అయ్యిందనే వార్తలు గుప్పుమన్నాయి.

గతంలో నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా బైరెడ్డి శబరి పనిచేశారు. డాక్టర్ వృత్తిలో ఉంటూ జిల్లాలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తండ్రికి తగ్గ తనయగా ఆమెకు పేరు ఉందని స్థానిక నేతలే చెప్పుకుంటున్నారు. బైరెడ్డి అంటేనే ఫైర్ బ్రాండ్. అలాంటి తండ్రికి వారసులుగా వస్తున్న శబరి విజయంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చసాగుతోంది. తనకున్న ఇమేజ్‌తోపాటు తండ్రికున్న పరిచయాలు, పేరు.. తన విజయానికి దోహదపడతాయని శబరి ఉన్నట్లు సమాచారం. ఇన్ని అనుకూల పవనాల మధ్య నంద్యాలలో టీడీపీ జెండా ఎగురవేసి%ా% ఢిల్లీలో ఎంపీగా అడుగుపెట్టాలనే ధృడ సంకల్పంతో శబరి ఉన్నారట. కూతురు గెలుపు బాధ్యతను భుజాలపై వేసుకున్న రాజశేఖర్‌రెడ్డి కూడా అన్ని నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్లో కూడా ఈసారి కచ్చితంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి గెలుస్తుందనే మాటలు వినిపిస్తున్నాయి.

నంద్యాల పార్లమెంట్‌లో ఉండే మూడు నియోజకవర్గాల్లో టీడీపీకు బలమైన క్యాడర్ ఉంది. ప్రధానంగా మాజీమంత్రి భూమా అఖిలప్రియ.. తన విజయంపై ధీమా ఉన్నారు. దీంతో పాటు బైరెడ్డి కుటుంబానికి బంధువర్గం కూడా ఉంది. పాత పరిచయాల వల్ల అక్కడ తెలుగుదేశం పార్టీకి ఎక్కువ ఎడ్జ్ ఉన్నట్లు చర్చ సాగుతోంది. అసెంబ్లీతో పాటు పార్లమెంటు అభ్యర్థులకు ఓట్ల శాతం కలిసొచ్చిందనే వాదనలూ ఉన్నాయి. బనగానపల్లె నియోజకవర్గంలోనూ టీడీపీకు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండటంతో.. ఆ ప్రభావం ఎంపీ అభ్యర్థిపైనా ఉంటుందనే అంచనాలున్నాయి. నందికొట్కూరులో ఈసారి టీడీపీకి ఓట్ల శాతం పెరిగే అవకాశం ఉండటం ఎంపీ అభ్యర్థికి కలిసొచ్చే అంశంగా మారింది.. శ్రీశైలం నియోజకవర్గంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిపై ఉన్న అవినీతి ఆరోపణల కారణంగా.. ప్రజల్లో వ్యతిరేకత ఉండటంతో కూడా టీడీపీ ఎంపీ అభ్యర్థికి కలిసొచ్చే అంశంగా మారే అవకాశాలు ఉన్నాయి. పాణ్యంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి మీద భూకబ్జాలు రౌడీయిజం ఆరోపణలు ఉండటంతో సైకిల్ పార్టీ వైపే ప్రజలు చూశారని వార్తలు జోరుగా సాగుతున్నాయి.

మరోవైపు.. డోన్ నియోజకవర్గంలో ఈసారి వైసీపీకి ఓట్ బ్యాంక్ పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట. డోన్ నియోజకవర్గంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గెలుపు ఖాయమనే వార్తల నేపథ్యంలో ఓట్ల శాతం తగ్గినా.. మిగిలిన చోట్ల సైకిల్ హవా నడుస్తుందని రాజకీయ పండితులు చెబుతున్నారు. మూడు నియోజకవర్గాల్లో వైసీపీకి పట్టు ఉన్నా.. నేతలపై ఉన్న అవినీతి ఆరోపణలు, భూకబ్జాలు, రౌడీయిజం కారణాలతో జనం ఈసారి మార్పు కోరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. పైగా.. టీడీపీ నేతలంతా అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి వెళ్లారు. సో.. ఈ పరిణామనాలన్నీ బైరెడ్డి శబరికి కలిసి వచ్చే అంశాలుగా తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే.. నంద్యాల గడ్డపై పసుపు జెండా రెపరెపలు ఖాయమనే టాక్ నడుస్తోంది.

# నంద్యాల పోలీసులపై అల్లు అర్జున్ ఎఫెక్ట్.. చర్యలకు ఈసీ ఆదేశం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 25:**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల పర్యటనపై ఇప్పటికీ విచారణ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించి అల్లు అర్జున్‌కు నోటీసులు ఇచ్చిన పోలీసులు తాజాగా ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు వేసింది.ఇకపోతే ఎలాంటి అనుమతులు లేకుండా అల్లు అర్జున్ నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇంటికి వెళ్లారని ఆర్వో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్‌కు నోటీసులు సైతం జారీ చేశారు. వివరణ అడిగిన సంగతి తెలిసిందే. తాజాగా నంద్యాల పోలీసులపై అల్లు అర్జున్ పర్యటన ఎఫెక్ట్ పడింది. ఇద్దరు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకుంది ఈసీ. టూటౌన్ ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ స్వామి నాయక్, తాలూక ఎస్ బి నాగరాజులపై చర్యలు తీసుకుంది. ఇద్దరినీ వీఆర్‌కు పంపుతూ అధికారుల ఆదేశాలు చేశారు. ఈ మేరకు శనివారం ఉదయం ఓ ప్రకటనలో పోలీసులు ఉన్నతాధికారులు వెల్లడించారు. భారీ జనసమీకరణ జరుగుతుందన్న సమాచారం ఇవ్వకపోవడంతో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.



### శాఖాపరమైన చర్యలకు ఈసీ ఆదేశం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల పర్యటన వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. అల్లు అర్జున్ పర్యటన వేళ చోటుచేసుకున్న పరిణామాలకు సంబంధించి నంద్యాల పోలీసుల తీరుపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. నంద్యాల ఎస్పీ రఘువీరారెడ్డిపై చర్యలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ అమలు చేయడంలో విఫలమైన ఎస్పీపై ఛార్జెస్ ఫైల్ చేయాలని డీజీపీని ఆదేశించింది. నంద్యాల ఎస్పీతో పాటు ఎస్‌డీపీవో రవీంద్రనాథ్‌రెడ్డి, నంద్యాల టూ టౌన్ సీఐ రాజారెడ్డిలపై కూడా శాఖపరమైన విచారణ జరపాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. శాఖపరమైన విచారణ జరిపి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని పేర్కొంది. తమ అనుమతి లేకుండా కేసును క్లోజ్ చేయవద్దని స్పష్టం చేసింది.

### అసలేం జరిగిందంటే..

అల్లు అర్జున్ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి మద్దతు తెలిపారు. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డితో మంచి ఫ్రెండ్షిప్ ఉండటంతో.. ఆయనకు మద్దతుగా అల్లు అర్జున్ దంపతులు శనివారం నంద్యాలకు వెళ్లారు. నంద్యాలలోని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఆతిథ్యం స్వీకరించారు. అయితే అల్లు అర్జున్ వస్తున్నారనే విషయం తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున ఆయన స్వాగతం పలికారు. శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసం వద్దకు కూడా భారీగా అభిమానులు చేరుకున్నారు. దీంతో తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన అభిమానులకు అల్లు అర్జున్ అభివాదం చేశారు.అయితే అల్లు అర్జున్ పర్యటనకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి తీసుకోకపోవడం, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వేళ ఆయన కోసం పెద్ద ఎత్తున జనాలు తరలిరావడం వివాదానికి దారితీసింది. అల్లు అర్జున్, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారని స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ పి రామచంద్రరావు ఫిర్యాదు చేశారు. సెక్షన్ 144, పోలీసు 30 యాక్టు అమల్లో ఉన్నప్పటికీ అనుమతి లేకుండా పెద్ద సంఖ్యలో సమావేశమవడం ఎన్నికల ప్రోటోకాల్‌లను ఉల్లంఘించడమేనని ఫిర్యాదులో తెలిపారు.ఈ క్రమంలోనే అల్లు అర్జున్, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలపై నంద్యాల టూ టౌన్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 188 కింద కేసు నమోదు చేశారు. అయితే తాజాగా పోలీసులు వ్యవహరించిన తీరుపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది.

### శిల్ప రవిని గెలిపించాలని బన్నీ పిలుపు

నంద్యాలలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఇంటి వద్ద అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్ ప్రెస్ మీట్ కామెంట్స్.. రవి తనకు మంచి మిత్రుడని చెప్పారు. తనకు పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. కేవలం రవితో ఉన్న వ్యక్తిగత స్నేహంతోనే నేను నంద్యాలకు రావడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో రవికి మద్దతుగా ట్వీట్ చేశానని.. అయితే ఈసారి ట్వీట్ చేస్తే సరిపోదని ఇంటివద్దకు వచ్చి రవికి మద్దతు తెలియజేస్తున్నట్లు అల్లు అర్జున్ చెప్పుకొచ్చారు. రవి వద్దన్నా కూడా తానే అతడిని అభినందించడానికి విషెస్ చెప్పడానికి నంద్యాల వచ్చానని చెప్పారు. అతనితో తన కుటుంబానికి ఉన్న అనుబంధమే నన్ను నంద్యాలకు వచ్చేలా చేసిందని తెలిపారు. శిల్పా రవి మంచి మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఎన్నికలలో విజయం సాధించడమే కాకుండా అంతకు మించి మంచి జరగాలని కోరుకుంటున్నట్టుగా చెప్పారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 మే 2024

# పాణ్యంలో సిపిఎం గెలుపు కోసం
# కార్యకర్తల కృషి అభినందనీయం

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 25:
2024 ఎన్నికల్లో భాగంగా పాణ్యం అసెంబ్లీ పరిధిలో సిపిఎం పార్టీ గెలుపును కాంక్షిస్తూ అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, పాణ్యం నియోజకవర్గం సిపిఎం పార్టీ అభ్యర్థి డి. గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ అభినందనలు తెలియజేశారు. శనివారం నంద్యాల పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం లో సిపిఎం పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తల అభినందన సభ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గ పరిధిలో బలమైన వామపక్ష ఐక్యత కొనసాగిందన్నారు. గెలుపు, ఓటములను పక్కన పెడితే నియోజకవర్గ పరిధిలో ప్రతి ఇంటికి ఎర్రజెండా గుర్తును బలంగా మూడు నాలుగు సార్లు తీసుకెళ్లగలిగామన్నారు. ఈ ఎన్నికలు పార్టీ ప్రచారంతో పాటు నిర్మాణయుతంగా బలపడటానికి మరింత తోడ్పడ్డాయన్నారు.




సిపిఎం పార్టీగా గత 25 సంవత్సరాల నుండి కర్నూలు అసెంబ్లీ పరిధిలో పోటీ చేస్తూ వచ్చామన్నారు. అయితే నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పరిణామాల్లో భాగంగా మతోన్మాద బిజెపిని, దానికి అంట కాగుతున్న టిడిపి, జనసేన లను, నియంతృత్వ వైసీపీని ఓడించాలనే లక్ష్యంలో భాగంగా ఇండియా వేదిక పార్టీలతో కలిసి పోటీ చేశామన్నారు. కర్నూల్ లో కాంగ్రెస్ తమకు బలమైన వ్యక్తి ఉన్నారని చెప్పడంతో, ఇండియా వేదిక ఐక్యతను కాపాడడంతోపాటు పోటీ చేసే ప్రాంతాల్లో గెలవడం ముఖ్యం ఎవరు పోటీ చేయాలన్నది కాదు అని కర్నూల్ నుండి పాణ్యం కు సిపిఎం అభ్యర్థి మారాల్సి వచ్చిందన్నారు. . కర్నూల్ నుండి పాణ్యంకు సీటు మారినా రాజకీయ లక్ష్యం కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తలుగా, ప్రజా సంఘాలుగా చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. అత్యంత తక్కువ సమయమే అయినా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేశారన్నారు. పార్టీ గెలుపు కోసం ఎర్రని ఎండను సైతం లెక్కచేయకుండా ప్రతి నిమిషం విలువైనదే అంటూ కృషిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేశారు.

చాలా తక్కువ సమయం ఉన్నా, 20 రోజుల్లోనే నియోజకవర్గం మొత్తం గొప్ప ప్రచారం నిర్వహించిన ప్రతి సభ్యునికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రచారంలో వాముపక్షాల ఐక్యత బలంగా కొనసాగడంతో పాటు, కార్మిక వర్గం అనుకున్నంత కంటే ఎక్కువ అక్కున చేర్చుకొని ప్రచారం నిర్వహించారన్నారు. ఎప్పుడైతే పొత్తుల్లో భాగంగా సీటు మారిందో.. మారిన అనంతరం కార్యకర్తల్లో కసి పెరిగి, రెట్టింపు పట్టుదలతో కృషి చేశారన్నారు. కృషికి తోడైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రచారాన్ని విజయవంతం చేసిన మనం, నిర్మాణం కోసం అంతే కృషి చేయాలని, బలమైన పోరాటాలను నిర్వహించాలని, దాని అనంతరం విజయం దానంతట అదే వస్తుందని తెలియజేశారు.

# జూన్ 1 న కోటపాడు ఆలయ భూముల వేలం పాటలు.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల మే 25: శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ కేశవ స్వామి దేవస్థానములకు సంబంధించిన ఆలయ భూములు జూన్ 1 న కౌలు దారి వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు గ్రూప్ దేవాలయాల అధికారి గంటా వేణునాధరెడ్డి తెలిపారు.

శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానానికి సంబంధించిన 38 ఎకరాల 27 సెంట్లు శ్రీ కేశవ స్వామి దేవస్థానానికి సంబంధించిన 45 ఎకరాల 58 సెంట్లు, ఒక సంవత్సరంనకు సంబంధించి కౌలు వేలంపాట నిర్వహిస్తున్నామని ఆసక్తి గల అన్నదాతలు ఆలయ అధికారులు సూచించిన డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునని ఆలయ అధికారి గంటా వేణునాథ్ రెడ్డి తెలిపారు.

# విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీచేసిన ప్రసాదరావు

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 25:
నంద్యాల మండలంలోని పలు విత్తన శుద్ధి కేంద్రాలను నంద్యాల మండలం వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తనిఖీలో భాగంగా ప్రోసెసింగ్ రిజిస్టర్, డిస్పాచ్ రిజిస్టర్ మరియు ఫౌండేషన్ రిజిస్టర్ తనిఖీ చేయడం జరిగింది. మరియు ప్రాసిసింగ్



ప్లాంట్లో విత్తన ప్రోసెసింగ్ ఏ విధంగా జరుగుతుంది అని తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా విత్తన శుద్ధి కేంద్రాలలో విత్తన నాణ్యతా ప్రమాణాలను తెలుసుకోవడానికి జనార్ధన్ రెడ్డి సీడ్స్ నందు 10 వరి విత్తన నమూనాలను, ధన లక్ష్మి అగ్రిటెక్ నందు 5 మరియు నాగ అగ్రిటీక్ నందు 5 వరి విత్తన విత్తన నమూనాలను తీసి ప్రయోగశాలకు పంపడం జరిగింది. తనిఖీలో భాగంగా ప్రోసెసింగ్ ప్లాంట్స్ యజమానులతో ప్రోసెసింగ్ చేసుకునే వారు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని ప్రాసెస్సింగ్ ప్లాంట్ రిజిస్టర్ కచ్చితంగా పూరించాలని, అదేవిధంగా బ్రీడర్ బిల్లులు, మరియు ఫౌండేషన్ రిజిస్టర్ రైతుల వివరాలు పూర్తిగా ఉండేట్లు మరియు డిస్పాచ్ రిజిస్టర్ లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ,అదేవిధంగా విత్తనాలు ప్రోసెసింగ్ చేసేప్పుడు కల్తీలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అదేవిధంగా ప్యాకింగ్ చేసేప్పుడు కూడా ఒక రకంలో ఇంకో రకం విత్తనాలు కలవకుండా జాగ్రత్త పడాలని, విత్తన బాగ్స్ పై ఆ రకం ప్రమాణాలు అన్ని ఉండేలా చూస్కోవాలని చెప్పడం జరిగింది. విత్తన చట్టం 1966 కి అనుగుణంగా వ్యాపారం చేసుకోవాలని లేనిచో విత్తన చట్టం 1966. ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.ద

# విజయ పాల డైరీలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 25:
నంద్యాల జిల్లాలో రాయలసీమకే తలమానికంగా ఉన్న విజయ పాల డైరీలో అవినీతి తారాస్థాయికి చేరిందని చైర్మన్, డిఎం, సహా ప్రతి ఒక్కరూ అవినీతికి పాల్పడి ప్రజల డబ్బును ధారాళంగా ఖర్చు చేస్తూ విచ్చలవిడిగా ఎంజాయ్ చేస్తూ ఉంటే అధికారులు పట్టించుకోవడంలేదని' వీరు పాల్పడుతున్న అవినీతి సొమ్ము పై విచారణ జరిపించాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వి ఏసురత్నం,ఏ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌసులు డిమాండ్ చేశారు. విజయ పాల డైరీలో చైర్మన్గా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు ప్రజల సొమ్మును ధారాళంగా ఖర్చు చేస్తున్నారని, మన రాష్ట్రంలో వాహనాలు నడుస్తున్న ఇతర రాష్ట్రాల నుంచి పెట్రోలు డీజిల్ లను వేయిస్తున్నామని పేరుతో పెద్ద ఎత్తున లేనిపోని ఖర్చులు చూపించి అవినీతికి పాల్పడుతూ బొగ్గు, పాలు, పెరుగు లాంటి వాటిని పక్కదోవ పట్టించి డబ్బులు దండుకుంటున్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికంగా ఉన్న జిల్లా కలెక్టర్ వీటిపై శ్రద్ధ చూపించాలని, లేనిపక్షంలో ప్రజల సొమ్మును మరింత అవినీతి చేసే అవకాశం ఉందని ఇప్పటికే జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని అనేక సోషల్ మీడియాలో పేపర్లలో వస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదని, ఎవరైతే బాధితులు ఉన్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా ఖర్చుల పేరుతో వృధా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో విజయ పాల డైరీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునేంతవరకు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఓట్ల లెక్కింపులో నిబంధనలు ఖచ్చితంగా పాటించండి.

**-ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు.**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 25:
వచ్చేనెల 4వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, అడిషనల్ ఏఆర్ఓల ను ఆదేశించారు.
శనివారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ఈవీఎంలు ఈటీపీబీఎంఎస్, పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపుపై సంబంధిత అధికారుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఏ పద్మజ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు మొదలవుతుందని, అరగంట అనంతరం ఉదయం 8.30 గంటలకు ఈవిఎం ఓట్ల లెక్కింపును ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది అందరూ ఉదయం 6 గంటలకే లెక్కింపు కేంద్రాల వద్దకు చేరుకొని, అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో కౌంటింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడా సొంత నిర్ణయాలను తీసుకోకూడదని స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బంది గానీ, ఏజెంట్లు గానీ, ఇతర అధికారులు గానీ, ప్రతీఒక్కరూ తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈవిఎంలలో ఓట్లను లెక్కించడానికి ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక కేంద్రం, ఆ నియోజకవర్గంలో పార్లమెంటుకు పోలైన ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.
అంతకుముందు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది విధులు, నిబంధనలు, కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్లు, ఇవిఎం ఓట్లు లెక్కించే విధానం, టేబుళ్ల ఏర్పాటు, చెల్లని ఓట్లు, చెల్లినవి గుర్తించడం, వాటిని వేరు చేయడం, ఫలితాలను నింపడం, బోర్డుపై వెల్లడించడం, అవసరమైన పత్రాలను పూర్తి చేయడం, తిరిగి ఇవిఎంలను సీల్ చేయడం, స్ట్రాంగ్ రూములోకి తరలించడం తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

# వైసిపి కి అనుకూలంగా పనిచేస్తున్న గోస్పాడు ఎస్ఐ పై చర్యలు చేపట్టాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 25:
గోస్పాడు మండలంలో వైసిపి పార్టీకి అనుకూలంగా వారు చెప్పిందే వేదంలా పనిచేస్తున్న గోస్పాడు ఎస్సై నాగార్జున రెడ్డి పై జిల్లా ఎన్నికల అధికారి. జిల్లా పోలీసు అధికారులు చట్టపరమైన చర్య చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహా య కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.
గోస్పాడు మండలం పసురుపాడు గ్రామానికి చెందిన సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్. జిలానిపై అదే గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకుడు. ఆళ్లగడ్డ. అమరలింగేశ్వర్ రెడ్డి 21-5 -2024 తేదీన తాగి




వైసిపి పార్టీకి ఓటు వేయలేదు రా కొడకల్లారా అని బెదిరించి దౌర్జన్యానికి దిగితే దానిపై వ్రా తపూర్వకంగా పోలీస్ స్టేషన్లో 21-5-2024 వ తేదీ ఫిర్యాదిస్తే 25-5-2024 వతేదీ నేటి వరకు కనీసం ఫిర్యాదుదారుని తో మాట్లాడము గాని ఆ గ్రామంలో జరిగిన సంఘటనపై విచారణకు గాని జరపక పోవడం బెదిరించిన వైసిపి నాయకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిపించకపోవడం చూస్తే ఆయన ప్రభుత్వ జీతం తీసుకుని వైసిపి పార్టీకి సేవ చేయడము అనేది స్పష్టంగా అర్థమవుతుందని. ఇలాంటి పోలీసు అధికారుల వల్లే రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాలపై ఏ విధంగా దౌర్జన్యాలు దాడులు చేస్తున్నారనేది ఈ సంఘటన బట్టి అర్థమవుతుందని, ఇలాంటి అధికారులు ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని అధికార పార్టీ నాయకులకు బాసటగా నిలుస్తూ పనిచేయాలని అన్నారు.
రాష్ట్ర సిపిఐ పార్టీ దృష్టికి గోస్పాడు మండలం పసుర పాడు లో జరిగిన సంఘటన తీసుకుపోవడం జరిగిందని సోమవారం నాడు రాష్ట్ర ఎన్నికల అధికారికి నంద్యాల జిల్లా ఎన్నికల అధికారి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని పోయేందుకు సన్నద్ధమవుతున్నామని సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిలాని భాష పై ఏ చిన్న సంఘటన జరిగిన అది గోస్పాడు ఎస్ఐ నాగార్జున రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# సివిక్స్ అధ్యాపకులు వెంకటరామిరెడ్డి పై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం మే 25:
మహిళా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వెలాసిటీ జూనియర్ కళాశాల అధ్యాపకులు వెంకటరామిరెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలనిఅధికార యంత్రాంగన్ని డిమాండ్ చేసిన సమాజ్వది పార్టీ జిల్లా అధ్యక్షులు శివకృష్ణ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

గతంలో కూడా వివిధ కళాశాలలో పనిచేసే సందర్భంగా వెంకట రామిరెడ్డి మహిళా విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించిన వైనం మూడో కంటికి తెలియకుండా మేనేజ్ చేసి సైలెంట్ చేసిన వైనం. విద్యాబుద్ధులు నేర్పించాల్సినటువంటి అధ్యాపకులు వెంకటరామిరెడ్డి మహిళా విద్యార్థుల్లో అసభ్యకరంగా ప్రవర్తన చేస్తున్నాడని విషయాలు పత్రికలు సోషల్ మీడియాలో చక్కెరలు కొట్టినప్పటికీ వెలాసిటీ జూనియర్ కళాశాలలో ఏ విధంగా జాయిన్ చేర్చుకున్నారు.?

వెలాసిటీ జూనియర్ కళాశాలలో వెంకటరామిరెడ్డి వల్ల మహిళా విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారు.?
వేలాసిటి యాజమాన్యం బాధ్యత వహిస్తుందా?

గతంలో ఒక ప్రముఖ కళాశాలలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న వెంకటరామిరెడ్డి అక్కడ మహిళా



విద్యార్థుల ప్రవర్తించిన వల్ల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య గొడవ- వాగ్వాదయిఆ తర్వాత ఆ కళాశాల నుండి తప్పించిన ఘటన కూడా జరిగింది.

వామ్మో ఆ ప్రైవేట్ లెక్చరర్ పేరు వింటే జాయిన్ చేసుకోవడానికి భయపడుతున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు.

అతడే మహిళా విద్యార్థులనువేధిస్తున్న లెక్షరర్ వెంకట్రాంరెడ్డి. వెంకట్రాం రెడ్డికి ఏ కళాశాలలో జాయిన్ చేసుకోవడానికి వణుకుతున్న యాజమాన్యాలు.

వెలాసిటీ కళాశాలలో ఏ విధంగా వెంకట్రాముడికి చోటు ఇచ్చారో విచారణ చేపట్టాలి. అతనిపై గతంలో కూడా లైంగిక వేధింపులు ఆరోపణలు బయటికి వచ్చినా కూడా అతనికి వేలాసిటీ కాలేజీలో ఎందుకు అవకాశం ఇచ్చారో విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టాలి- వెలాసిటీ కళాశాల నుంచి తప్పించేందుకు చర్యలు చేపట్టాలి. కావున అధ్యాపకునిగా వివిధ కళాశాలలో పని చేసినప్పటికీ ప్రస్తుతం వెలాసిటీ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తూ మహిళా విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తన చేస్తూ మహిళా విద్యార్థులను వేధింపులకు పాల్పడుతున్నటువంటి వెలాసిటీ జూనియర్ కళాశాల సివిక్స్ అధ్యాపకులు వెంకటరామిరెడ్డి పై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకొని అతన్ని కళాశాల నుంచి తప్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కి జిల్లా ఎస్పీ కి కూడా వెంకట్రాం రెడ్డి పైన ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

# తుంగభద్ర నది తీరాన పోలీసుల మెరుపు దాడులు.

**-ఇసుక తో నిండి ఉన్న 02 టిప్పర్లు, ఒక జేసీబీ స్వాధీనం 05 మంది వ్యక్తులు అరెస్ట్.**

**-ఓ.విజయ భాస్కర్, సిఐ, నందికొట్కూరు రూరల్ సర్కిల్.**



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మే 25: నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు డి.ఎస్.పి శ్రీనివాసరావు సూచనలతో నందికొట్కూరు రూరల్ పరిధిలోని శాతనకోట గ్రామంలోని తుంగభద్ర నది తీరంలో నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ ఓ.విజయభాస్కర్ మరియు సిబ్బంధితో తుంగబద్ర నది తీరంలో దాడులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇసుక తో నిండి ఉన్న 02 టిప్పర్లు, ఇసుకను లోడ్ చేస్తున్న ఒక జేసీబీ ని స్వాధీనము చేసుకొని, టిప్పర్ డ్రైవర్లను, వాటి ఓనర్ లు, జేసీబీ డ్రైవర్, ఓనర్ లను వీరికి సహకరించిన మరో ఇద్దరు మొత్తం ఎనమిదిమంది పై, 02 టిప్పర్లు, ఒక జేసీబీ లపై కేసు నమోదు చేసి వాటిని సీజ్ చెయ్యడమైనది. ఎవరైనా అశాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చేర్యాలు తీసుకోవడము జరుగుతుంది అని తెలపడమైనది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ ఓ. విజయభాస్కర్ మరియు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# సిఎస్ జవహర్‌రెడ్డి భూకబ్జా

## ఆరోపించిన జనసేన నేత మూర్తి యాదవ్

విశాఖ:ఆంధ్ర ప్రగతి మే 25:
రాష్ట్రంలో ఎన్నికల హింసపై విచారణ జరుగుతుంటే సీఎస్ విశాఖలో భూ అక్రమాలకు పాల్పడుతున్నారని జనసేన నేత పీతల మూర్తియాదవ్ ఆరోపించారు.. నాలుగు రోజుల క్రితం భూముల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చి భోగాపురం ఎయిర్‌పోర్టుపై సమీక్ష అని చెప్పారన్నారు. విశాఖలో మూర్తి మీడియాతో మాట్లాడుతూ,"నెల రోజుల్లో పదవీ విరమణ చేయనున్న సీఎస్ జవహర్‌రెడ్డి భారీగా భూఅక్రమాలకు తెరలేపారు. ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములను కొట్టేశారు. ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయ్యాకే భూముల మార్పిడి జీవో 596 ఇచ్చారు. ఆ జీవో ఆధారంగానే సీఎస్ కుమారుడు విశాఖలో 800 ఎకరాలకు పైగా భూములు చేజిక్కించుకున్నారు. 400 ఎకరాల ఎస్సీ, బీసీ అసైన్డ్ భూములను బినామీల పేరిట సొంతం చేసుకున్నారు. విశాఖ, విజయనగరం జిల్లాల్లోని అసైన్డ్ భూములపై కన్నేసి కుమారుడిని రంగంలోకి దింపారు. ఎకరం







రూ.2 కోట్లు పలికే భూములను ఐదారు లక్షలకే జవహర్‌రెడ్డి ముఠా ఒప్పందాలు చేసుకుంది. వైకాపా ప్రభుత్వం మళ్లీ రాదన్న భయంతో హడావుడి రిజిస్ట్రేషన్లకు సిద్ధమయ్యారు. ఈసీ జోక్యం చేసుకొని అక్రమ భూరిజిస్ట్రేషన్లు నిలిపివేయాలి. రాష్ట్రవ్యాప్తంగా మార్చి నుంచి జరిగిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి. అసైన్డ్ భూములు కొట్టేసిన వైసిపి నేతలు, ఐఏఎస్‌లపై సీబీఐ విచారించాలి" అని మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు.

# భక్తుల రద్దీతో కళకళలాడుతున్న మహానంది క్షేత్రం.



ఆంధ్ర ప్రగతి మహానంది,మే25:
ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. వరుసగా వేసవి సెలవులు కావడంతో తెల్లవారుజామునే పలు ప్రాంతాలకు చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు మహానందికి తరలివచ్చారు. కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన, పూజలు నిర్వహించుకున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అనంతరం వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు. క్షేత్ర పరిసరాలు భక్తుల రద్దీతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# జగన్ లండన్ నుంచి ఎప్పుడొస్తారో వైసీపీ నేతలకు తెలుసా?

**: వర్ల రామయ్య**

**అమెరికా వెళ్లిన చంద్రబాబు ఎప్పుడొస్తారో తనకు తెలుసని స్పష్టీకరణ**

ఆంధ్ర ప్రగతి అమరావతి మే 25:
టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఇవాళ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓడిపోతున్న విషయం వైసీపీ శ్రేణులకు అర్థమైందని అన్నారు. అందుకే ఆ పార్టీ నేతలెవరూ బయటికి రావడంలేదని ఎద్దేవా చేశారు. అమెరికా వెళ్లిన తమ అధినేత చంద్రబాబు రాష్ట్రానికి తిరిగొస్తారని, మరి లండన్ వెళ్లిన జగన్ తిరిగొస్తారో, రారో...! అంటూ వర్ల రామయ్య వ్యంగ్యం ప్రదర్శించారు. మా నాయకుడి రిటర్న్ టికెట్ గురించి నాకు తెలుసు... మీ నాయకుడి తిరుగు టికెట్ గురించి మీకు తెలుసా? అని ప్రశ్నించారు. జగన్ లండన్ వెళుతున్న సమయంలో... వైసీపీకి 144 స్థానాలు వస్తాయిలే అన్నా అని సజ్జలకు చెప్పారట... అబద్ధాలతో మాయచేయాలని సజ్జల ప్రయత్నిస్తున్నారు అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. "పోలింగ్ ముగిసిన రోజు నుంచి వైసీపీ నేతల్లో నిరాశా, నిస్పృహలు పెరిగిపోయాయి. ఎవరు కనబడితే వారిపై అభాండాలు వేస్తున్నారు. వాళ్ల నీలి పత్రికలో ఇవాళ రాశారు... వెబ్ కాస్టింగ్ ను హైజాక్ చేశారంట... ఆ బటన్లు నొక్కే కంట్రోల్ చంద్రబాబు వద్ద ఉందంట! బుద్ధిలేని రాతలు ఇవి. పత్రిక చేతిలో ఉందని ఇష్టంవచ్చినట్టు రాస్తారా? వెబ్ కాస్టింగ్ ను నియంత్రించేది ఎన్నికల సంఘం. సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహనారాహిత్యంతో మాట్లాడుతున్నాడు. అతడికేమీ తెలియదు. కానీ అన్నీ తెలిసినట్టు ఒక మేధావిలా మాట్లాడుతుంటాడు. వెబ్ కాస్టింగ్ ను జిల్లాలో కలెక్టర్లు, నియోజకవర్గాల్లో ఆర్వోలు





పర్యవేక్షిస్తుంటారు. వాళ్లందరూ మీరు పోస్టు చేసిన వాళ్లు కాదా? పోలింగ్ ఆఫీసర్లందరూ మీరు పోస్టు చేసిన వాళ్లు కాదా? మరి సిగ్గులేకుండా మా మీద ఏడుస్తారేంటయ్యా? వెబ్ కాస్టింగ్ కు చంద్రబాబుకు ఏమిటి సంబంధం? మీ బ్లూ పత్రికలో ఇష్టంవచ్చినట్టు రాస్తే అది రాష్ట్ర ప్రజలు నమ్మాలా? పోలింగ్ తీరు అర్థం కావడంతో వైసీపీ నేతల్లో సగం మంది అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. నేను ఒకరి పేరు పిలుస్తా... లేచి నిలబడమనండి! రోజమ్మ లేదు, అంబటి లేడు... ఎవరూ లేరు... తిరోగమన దిశలో ఉన్నామని, ప్రజలు తమను తిరస్కరించారని, ఓటమి తప్పదని వాళ్లకు అర్థమైపోయింది. అందుకే నోటికొచ్చిన అభాండాలు వేస్తున్నారు. లోకేశ్ కు ఈవీఎం వీడియో ఎలా వచ్చిందంటున్నారు.... లోకేశ్ కే కాదు సెల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఆ వీడియో వచ్చింది. సజ్జలా... నీ దగ్గర సెల్ ఫోన్ లేదా? ఆ వీడియో నీకు రాలేదా? మీ గౌరవనీయ పిన్నెల్లి గారు మందీ మార్బలంతో బూత్ లోకి వెళ్లడం, ఆ బూత్ లో అధికారులందరూ లేచి నిలబడి ఆయనను స్వాగతించడం, ఆయన సరాసరి ఈవీఎం వద్దకు వెళ్లి బద్దలు కొట్టడం, వీవీ ప్యాట్లు బయటపడడం వీడియోలో చూడలేదా? ఆయన (పిన్నెల్లి) వీవీ ప్యాట్లు చూశాడు... 6 వైసీపీ, 22 టీడీపీ... దాంతో గంగవెర్రులెత్తిపోయాడు. అసలే కోతి... ఆపై కల్లు తాగింది, నిప్పు తొక్కింది... అదే ఆరోజు మిస్టర్ పిన్నెల్లి పరిస్థితి! ఆ ఘటన జరిగిన తర్వాత అక్కడున్న పోలీసులు అతడిని గౌరవంగా కారెక్కించి పంపిస్తారా? వాళ్లు మీరు నియమించిన పోలీసులు... ఇందులో చంద్రబాబుకు ఏం సంబంధం? ఇవాళ నీ గతేంటి? పరారీలో ఉన్న నువ్వు పోలీస్ పేరు చెబితే తడుపుకుంటున్నావు... ఆ రోజున నీ పేరు చెబితే పోలీసులు తడుపుకున్నారు. ఇప్పుడు పోలీసుల పేరు చెబితే నువ్వు, నీ తమ్ముడు తడుపుకోవడంలేదా?
సజ్జల రామకృష్ణారెడ్డిని ఇప్పుడు అడుగుతున్నా... ఇంకా ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే ధైర్యం ఉందా నీకు? వైసీపీకి 144 సీట్లు వస్తాయని జగన్ లండన్ వెళుతూ ఈయనతో చెప్పాడంట... ఇంకా ఎవర్ని మోసం చేస్తారు? పరిస్థితి అర్థం కావడంతో వైసీపీ నుంచి అందరూ జారిపోతున్నారు. కొన్నిచోట్ల కౌంటింగ్ కు వైసీపీ ఏజెంట్లుగా ఉండేందుకు ఎవరూ రావడంలేదు. అన్ని రోజులు ఒకలాగా ఉండవు. ప్రజలు తిరగబడ్డారు... దాని ఫలితం ఏంటో జూన్ 4న తెలుస్తుంది" అంటూ వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.